క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కట్టంగూర్: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా ఆదివారం ఉదయం 6.30 నుంచి 9 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని మండల ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని కట్టంగూర్, మల్లారం, బొల్లెపల్లి, దుగినవెళ్లి, ముత్యాలమ్మగూడెం గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేద పాఠశాలకు కూలర్లు బహూకరణ

రామగిరి(నల్లగొండ): పానగల్లులోని శ్రీ వేంకటేశ్వర వేద పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం రుద్రసేన ఆధ్వర్యంలో శనివారం తొమ్మిది కూలర్లను ప్రధాన ఆచార్యులకు అందజేశారు. అనంతరం రుద్రసేన సభ్యులు ప్రధానాచార్యులను, అధ్యాపకులను సన్మానించారు. కార్యక్రమంలో రుద్రసేన చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, సభ్యులు శ్రీనివాస్ శర్మ, అడ్వకేట్ రమణ, గుండగోని సోమశేఖర్ గౌడ్, నోముల వెంకటేశ్వర్లు, కాసర్ల శేఖర్‌రెడ్డి, మల్లెబోయిన హరిబాబు, బిస్సు రవి, ధారా వెంకట్, బోనగిరి మహేందర్, పర్వత్‌రెడ్డి, భరత్‌రెడ్డి, మణికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నల్లగొండ టౌన్: అశోక్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుళ్లగట్టు అశోక్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం నల్లగొండలోని గడియారం సెంటర్‌లో అనాథలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, నాగమణి, మారెడ్డి మౌనిక, చేగోని మౌనిక పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

చండూరు : గట్టుప్పల, చండూరు, మండలాల పరిధిలో 5 రోజులుగా ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వే కొనసాగుతోంది. ఎంపీడీఓ, ఎంపీఓ, ఎంఏఓలు గ్రామాల వారీగా సర్వే చేస్తున్నారు. మొత్తం జాబితా 404లో 230 మంది సర్వే పూర్తి చేశారు. అదేవిధంగా రేషన్‌కార్డుల ఇంటింటి సర్వే అధికారులు చేపడుతున్నారు. దాదాపు 2400 పైచిలుకు కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 300 దరఖాస్తుల సర్వే కూడా చేయలేకపోయారు. దీంతో రెండు రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని శనివారం తహసీల్దార్ దశరథ నాయక్ అధికారులను ఆదేశించారు.

బార్ ఏర్పాటుకు 226 దరఖాస్తులు

నల్లగొండ : మిర్యాలగూడలో రద్దయిన బార్ స్థానంలో తిరిగి ఏర్పాటుకు 226 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి లాటరీ ద్వారా ఒకరికి బార్ కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తుదారులు 29వ తేదీన కలెక్టరేట్‌కు రావాలని సూచించారు.

ఎంపీడీఓకు వినతి

శాలిగౌరారం: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్‌కుమార్ శనివారం ఎంపీడీఓ జ్యోతిలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఆయనవెంట తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్, తోటకూరి పరుశరాం ఉన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

శాలిగౌరారం: మండలంలోని ఇటుకులపహాడ్, శాలిగౌరారం మార్కెట్ కాలనీలో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో చామల జయపాల్‌రెడ్డి, ఇటుకులపహాడ్ మాజీ సర్పంచ్ అల్లి సైదులు, జోగు శ్రీనివాసులు, పుల్లూరి దేవేందర్, బొడ్డు నగేశ్, నాగరాజు, అనిల్, సైదులు, శంకర్, సతీష్, సోములు, అయోధ్య, మల్లయ్య, మహేశ్, యల్లయ్య, గిరి, రాజేశ్వర్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవాలని వినతి

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామ రామాలయం భూమిని కొందరు కబ్జా చేసి అక్రమ కట్టడాలు కడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆ గ్రామ ప్రజలు శనివారం తహసీల్దార్ ఎం.నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 315లో 4 ఎకరాల 20 గుంటల భూమి ఆలయానికి కేటాయించారని, అందులో కొందరు పశువుల కొట్టాలు, గడ్డివాములు వేసుకున్నారని పేర్కొన్నారు. గతంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఖాళీ చేయించగా తిరిగి కబ్జా చేస్తున్నారని వివరించారు.

ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం: మండలంలోని అడ్లూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన చింతల లింగమ్మ, నిమ్మనగోటి సతీష్ కుటుంబాలకు మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ శనివారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కట్ట వెంకట్‌రెడ్డి, అడ్లూరు మాజీ సర్పంచ్ బోడ నర్సయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్, బట్ట శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఖజానా గలగల!

- 2025–26 ఆర్థిక సంవత్సరం డిమాండ్ రూ.17 కోట్లకు పైనే
- ఐదు శాతం రాయితీతో ఇప్పటివరకు రూ.5.60 కోట్లు వసూలు
- ఏప్రిల్ 30 నాటికి మరో రూ.2 కోట్లు వసూలు చేయాలని లక్ష్యం

నల్లగొండ టూటౌన్ : ఎర్లీబర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను ఏప్రిల్ నెలాఖారులోగా చెల్లించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రాయితీ అవకాశం కల్పించడంతో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నీలగిరి పట్టణంలో ఉన్న 44 వేల భవనాల నుంచి 2025–26 ఆర్థిక సంవత్సరం డిమాండ్ రూ.17 కోట్లకు పైగా ఉంది. ఎర్లీబర్డ్ స్కీం కింద సాధ్యమైనంత వరకు ఎక్కువగా ఆస్తి పన్ను వసూలు చేయాలని మున్సిపల్ అధికారులు ఉరుకులు, పరుగులు పెడుతున్నారు. రూ.17 కోట్ల ఆస్తి పన్నులో ఇప్పటికే రూ.5.60 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయడంతో మున్సిపాలిటీ ఖజానా గలగలా అంటోంది. ఇంకా మూడు రోజుల గడువు ఉండడంతో ఏప్రిల్ 30 నాటికి మరో రూ.2 కోట్లు వసూలు చేసి మొత్తం రూ.7.50 కోట్లు వసూలు చేసి రాష్ట్రంలోనే టాప్ టెన్‌లో ఉండాలని మున్సిపల్ అధికారులు భావిస్తున్నారు. గత ఏడాది ఎర్లీబర్డ్ స్కీం కింద రూ.5 కోట్లకు పైగా వసూలు చేయగా ఈసారి దానిని అధిగమించి రూ.7 కోట్లకు పైగా వసూలు చేయాలని అధికారులు టార్గెట్ పెట్టుకుని ముందుకుపోతున్నారు.


ఆస్తి పన్ను చెల్లించిన వారికి రశీదు అందజేస్తున్న నీలగిరి మున్సిపల్ కమిషనర్

పాత బకాయిలు కట్టకుంటే ఆస్తులు జప్తే..

నీలగిరి పట్టణంలో కొంతమంది ఆస్తి పన్ను చెల్లించకుండా మొండికేస్తున్నారు. బకాయిలు చెల్లించాలని మున్సిపల్ అధికారులు గట్టిగా ఒత్తిడి తెస్తే వారికి తెలిసిన రాజకీయ నాయకుల ద్వారా ఫోన్లు చేయించి పన్ను చెల్లించకుండా ఉంటున్నారు. దాంతో కొందరు బడా వ్యాపారులు, ఎన్జీఓ దుకాణ సముదాయంలో వ్యాపారం చేసే దుకాణాలకు సైతం ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్నారు. ఇలాంటి మొండి బకాయిదారులకు ఇప్పటికే మున్సిపల్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారు. రెడ్ నోటీసులు అందుకున్న వారు ఈ నెల 30లోగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుంటే వారి ఆస్తులు జప్తు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. పేరుకుపోయిన బకాయిలను మూడు నెలల్లోగా వసూలు చేసి మొండి బకాయిలు లేకుండా చేయాలని మున్సిపల్ యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇక మొండి బకాయిదారులు మేల్కొనకపోతే ఆస్తులు జప్తు అయ్యే అవకాశం ఉంది. ఆస్తి పన్ను బకాయిల వసూలు విషయంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కూడా అధికారులకు అడ్డుపడడం లేదు. మున్సిపల్ కార్మికుల వేతనాలు, కరెంట్ బిల్లులు, మున్సిపల్ వాహనాల నిర్వహణ ఖర్చులకు ఆస్తి పన్ను ప్రధాన వనరు కావడంతో తప్పనిసరిగా ఆస్తి పన్ను వసూలు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు.

రాయితీ వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకుని మున్సిపాలిటీలోని భవనాల యజమానులందరూ ఆస్తి పన్ను చెల్లించాలి. ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించడం ద్వారా ఐదు శాతం డిస్కౌంట్ లభించనుంది.

–సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్

బకాయిలు చెల్లించకుంటే ఆస్తులు జప్తు

ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించి పట్టణ అభివృద్ధికి దోహదపడాలి. బకాయి ఉన్న వారందరికి రెడ్ నోటీసులు అందించాం. నెలాఖరులోగా బకాయిలు చెల్లించకుంటే ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మే ఒకటి నుంచి ఆస్తులను జప్తు చేస్తాం

–శివరాంరెడ్డి, మున్సిపల్ ఆర్వో

భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్: భూ భారతి చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కనగల్ మండల కేంద్రంలో తహసీల్దార్ పద్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ధరణి సమస్యలను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా అమలు చేయాలన్నారు. భూములు సర్వే చేసిన తర్వాత మ్యుటేషన్ చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ధరణి పోర్టల్‌లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో 4వ సెక్షన్ లో అనుభవదారు కాలాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. మోకాపై ఒకరు, రికార్డుల్లో ఒకరు ఉంటే నిజమైన రైతులు దరఖాస్తు చేస్తే వాటిని పరిశీలించి విచారణ చేసి సరిచేస్తామన్నారు. భూ భారతిలో ఆర్డీఓ లేదా కలెక్టర్ స్థాయిలో సవరించే అధికారం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల సందేహాలను కలెక్టర్ సమావేశంలోనే నివృతి చేశారు. నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి భూ భారతి చట్టం ప్రాముఖ్యతను తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, ఆర్టీఏ సభ్యులు కూసుకుంట్ల రాజిరెడ్డి, దర్వేశిపురం ఆలయ చైర్మన్ వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన భిక్షం యాదవ్ పాల్గొన్నారు.

ప్రమాదాలు నివారించడానికే కాటమయ్య కిట్లు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కే క్రమంలో జారిపడి ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచం కిట్లు ఉపయోగపడతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ పట్టణం మినహా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీసీ కార్పొరేషన్ కింద 500 మంది గీత కార్మికులకు మంజూరైన కాటమయ్య రక్షణ కవచం కిట్లను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గీత కార్మికులపై అధ్యయనం చేసి వారి రక్షణ కోసం ఒక్కొక్కరికి రూ.10 వేల విలువ గల కిట్ అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, నకిరేకల్ ఎక్సైజ్ సీఐ ఎం.మల్లయ్య, బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారి ముజీబ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూలం సోములు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, ఉశయ్యగౌడ్, కంపసాటి శ్రీనివాస్, నాయకులు గాదగోని కొండయ్య, చొగోని శ్రీనివాస్, యాసారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి

క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. నకిరేకల్‌లో క్షయ వ్యాధి నివారణకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను శనివారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులను, పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్షయ విభాగం సూపర్‌వైజర్ యాసారపు రామకృష్ణ, మండల ఆరోగ్య కేంద్ర విస్తరణాధికారి విశ్వనాథుల నర్సింహాచారి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

నార్కట్‌పల్లి : మండలంలోని పోతనేనిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జెర్రిపోతుల భరత్, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య తదితరులు ఉన్నారు.

హామీలు అమలు చేయనందుకే బీఆర్ఎస్‌లో చేరికలు

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినందుకే యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాష, మాజీ ఎంపీటీసీ బి.శంకర్, మాజీ సర్పంచ్‌లు మామిడి వీరమణి, సైదులు, అనంతారం గ్రామ యువకులు రుద్రాక్ష సాయి, శివ, శ్రీకాంత్, సాయి ప్రకాశ్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

'కాంగ్రెస్ పార్టీ వెంటే సకల జనులు'

చిట్యాల: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న సకల జనులంతా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులు, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులంతా బీఆర్ఎస్ పార్టీకి దూరమవడంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమకారులను, కళాకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు అంతటి వెంకటేష్‌గౌడ్, అద్దెల లింగారెడ్డి, కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, కాటం సత్తయ్య, గోపగోని నర్సింహ, చికిలంమెట్ల సైదులు, యాకారి లింగస్వామి, బుస్సు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



మునుగోడు : మాట్లాడుతున్న వీరారెడ్డి

మునుగోడు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. శనివారం మునుగోడులో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం, సాగర్ల లింగస్వామి, వరికుప్పల ముత్యాలు, మిర్యాల భరత్‌కుమార్, వేముల లింగస్వామి, అరుణ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నల్లగొండ టౌన్: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు దేశవ్యాప్తంగా మే 20న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అద్దంకి నరసింహ, అవుట రవీందర్, ఔరేశు మారయ్య, రొడ్డ నాగరాజు, వీరబాబు, వెంకన్న, అంజయ్య, లింగస్వామి, సందీప్, రాజు, నరసింహ, ఎస్ నాగరాజు పాల్గొన్నారు.

మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

నార్కట్‌పల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెకు కార్మిక లోకం సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం నార్కట్‌పల్లి సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, నాయకులు సంగీత, లింగాల నర్సమ్మ, చెరుకు శ్రీకాంత్, మారయ్య, యాదయ్య, అంజయ్య, శ్యామల, పవిత్ర, ఎల్లమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి


నల్లగొండ టౌన్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

నల్లగొండ టౌన్ : మేడేను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మేడే పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, కెఎస్ రెడ్డి, పాలెం వెంకట్రావ్, వి.లెనిన్, గుండె రవి, జి.నరేందర్, రాజు, వెంకన్న, అంజయ్య, కుమార సైదులు, భిక్షమయ్య పాల్గొన్నారు. మేడే వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండలో శనివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికారి మల్లేశం, బండ శ్రీశైలం, నాగార్జున, సయ్యద్ హాశం, చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రభావతి, వి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నకిరేకల్ : వాడవాడలా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వంటెపాక వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగిన సీపీఎం పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పి.రాములు, కృష్ణ, వీరయ్య, రామచంద్ర రమేష్, నగేష్, నరేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

చండూరు : మున్సిపాలిటీలోని రాజీవ్‌కాలనీలో త్రీఫేజ్ విద్యుత్ లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ విషయాన్ని కాలనీవాసులు ఇటీవల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే.. కాలనీకి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించారు. దీంతో విద్యుత్ సమస్య తీరి మగ్గం నేసే చేనేత కార్మికులకు మేలు కలిగింది. తమ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్, మల్లేష్, జనార్దన్, మారయ్య, రామ్మూర్తి, వేణు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు


మెయిన్ సెంటర్‌లో కొనసాగుతున్న పనులు

చిట్యాల: ప్రమాదాల నివారణకు చిట్యాల పట్టణంలో హైవే రోడ్డుపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టనున్న హైవే రోడ్డుపై జేసీబీలతో మట్టిని తొలగించడంతోపాటు అండర్ బ్రిడ్జి నిర్మించే చోట అవసరమైన ఫిల్లర్ గుంతలను తీశారు. మరో ఆరు నెలల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

వ్యాపారులు సహకరించాలి

చిట్యాల పట్టణంలో హైవే రోడ్డుపై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నందున ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చిట్యాల– భువనగిరి రోడ్డులోని వ్యాపారులు, దుకాణదారులు సహకరించాలని నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు కోరారు. చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారులు, దుకాణదారులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాల–భువనగిరి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పండ్లు, కూరగాయలు, టిఫిన్ సెంటర్లు, చికెన్ షాపులు రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఎస్ఐ ధర్మా, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు స్థలం ఆక్రమణ అవాస్తవం : ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలో వక్ఫ్ భూమి ఆక్రమణకు గురికాలేదని నల్లగొండ ఇన్‌చార్జ్ డీఆర్‌ఓ అశోక్‌రెడ్డి తెలిపారు. నల్లగొండలోని సర్వే నంబర్ 779లో వక్ఫ్ భూమిని సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశామన్నారు. శనివారం నల్లగొండలోని ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 779లో వక్ఫ్ భూమి ఆక్రమణకు గురైందని కలెక్టర్, వక్ఫ్ బోర్డు సీఈఓకు ఫిర్యాదులు వచ్చాయని.. వారి ఆదేశాల ప్రకారం ఆ సర్వే నంబర్ పక్కన ఉన్న 820, 821, 822, 826, 827 పట్టా రైతులు, సదాశివ వెంచర్ నిర్మాహకులు, వక్ఫ్ బోర్డ్ అధికారులు, ఇతర మత పెద్దల సమక్షంలో తహసల్దార్, సర్వేయర్లు ఉమ్మడి సర్వే చేశారని తెలిపారు. సర్వే నెంబర్ 779లో వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలం ఎలాంటి ఆక్రమణకు గురికాలేదని తేలిందన్నారు. వక్ఫ్ బోర్డు స్థలాన్ని ఎవరు ఆక్రమించినా విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో పట్టణంలోని వక్ఫ్ స్థలాలను సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని చెప్పారు. ఈ సర్వేలో డిపూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీలను రద్దు చేసే వరకు ఉద్యమిస్తాం

గట్టుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీలను రద్దు చేసేవరకు ఉద్యమిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సీపీఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగూరి నర్సింహ, రాపోలు సత్తయ్య, మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, కారింగు శ్రీను, కందాల ముత్యం, నర్సింహ, లక్ష్మయ్య, ధర్మయ్య ఉన్నారు.

ఉగ్రవాదుల దాడిలో అమరులకు నివాళి



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ: కశ్మీర్‌లో ఉగ్రవాదులు చేసిన దాడిలో మృతి చెందిన వారికి శనివారం నల్లగొండలోని క్లాక్ టవర్ వద్ద అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ దాడిలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట వెంకటరెడ్డి, అనంతుల శంకరయ్య, గుర్రం వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, ఉపాధ్యక్షుడు ఎండీ షరీపుద్దీన్, ముండ్ల ముత్యాలు, పశల శౌరయ్య, పి.బ్రహ్మచారి, పబ్బు వీరస్వామి, ఎల్ వి యాదవ్, ఆర్ ఆచారి, లెనిన్, ఎస్.కె మదర్, దశరథ, నరేందర్ రెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

పాకిస్తాన్ సానుభూతిపరులను అరెస్ట్ చేయాలని ఫిర్యాదు

మునుగోడు: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ భారతదేశంలో నివాసం ఉంటున్నవారిని వెంటనే అరెస్ట్ చేసి పాకిస్తాన్ పంపాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో శనివారం బీజేపీ నాయకులు మునుగోడు పోలీసులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాదగోని నరేందర్‌గౌడ్, భవనం మధుసూదన్‌రెడ్డి, ముంగి ధనంజయ్య, పగిళ్ల భిక్షం, బండారి యాదయ్య, లింగయ్య, సతీష్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

చండూరు : పాకిస్తాన్ దేశ సానుభూతిపరులను అరెస్టు చేసి పాకిస్తాన్‌కు పంపాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం చండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, లింగస్వామి, శ్రీధర్, యాదగిరి, ఆంజనేయులు, శేఖర్, సాగర్, చంద్రమౌళి, కృష్ణ, రామకృష్ణ పాలొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

తిప్పర్తి : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తిప్పర్తి తహసీల్దార్ పరుశురాం నిర్వాహకులకు సూచించారు. తిప్పర్తి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్వాహకులు అవినాశ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కేతేపల్లి: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు కోరారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం నాయకులతో కలిసి శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమార య్య, లింగయ్య, ఎల్.రాజు, సత్తయ్య పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు జనజాతర

నల్లగొండ టౌన్ : మహనీయుల ఆశయ సాధన కోసమే జనజాతర నిర్వహిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం కేవీపీఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో నిర్వహించే జనజాతరకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.

శాలిగౌరారం: జిల్లా కేంద్రంలో ఈ నెల 28న జరగనున్న పూలే అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం జనజాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ: కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నల్లగొండలో జరిగిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్అండ్‌బీ కి రూ.100 కోట్లు మంజూరు చేస్తే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. అనంతరం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన డీవీఎస్ రెడ్డిని జిల్లా సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ కృష్ణారావు, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, సత్యమయ్య, కోకాపేట వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీవీఎస్‌రెడ్డి

రైతుల శ్రమదానం

శాలిగౌరారం: మూసీనదిపై రామన్నపేట మండలం పల్లివాడ వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్ నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరువచ్చే ప్రధాన రాచకాల్వ వెంట రామగిరి, గురుజాల, తిరుమలరాయునిగూడెం గ్రామాల రైతులు శనివారం శ్రమదానం చేశారు. ప్రాజెక్టు రైతు ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల రమేశ్, గురుజాల మాజీ సర్పంచ్ ననుబోతు అంజయ్యల నేతృత్వంలో నీటిపారుదల శాఖ ఏఈ విక్రమ్ పర్యవేక్షణలో రైతులు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో లోడంగి మహేశ్, సైదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత

కేతేపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి కోరారు. జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శనివారం రాత్రి కేతేపల్లిలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కకార్యక్రమంలో కేతేపల్లి ఎస్ఐ శివతేజ, ఏఎస్ఐ శ్రీనివాస్, జమీందార్ వెంకటేశ్వర్లు, సిబ్బంది రాంబాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.